RNI NO.TELTEL/2023/90455

మన ప్రజాప్రతినిధి దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 191 ఆదివారం మే 6 2025, పేజీలు - 4 వేల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,(పాల్వంచ)

# ఆర్టిఏ చెక్ పోస్ట్ వద్ద అసలేమీ జరుగుతోందో

**-ప్రైవేట్‌గుమాస్తాలతో,రిటైర్ అయిన ఉద్యోగులతో వసూళ్ళ పరం**

**- ప్రతి వాహనం నుండి 500 రూపాయల నుండి 1000 రూపాయల వరకు వసూళ్ళు?**

**-రోజుకో 200000 రెండు లక్షల రూపాయలు వసూళ్లు?**






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,(పాల్వంచ),( మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక): ఆర్ టి ఏ చెక్ పోస్ట్ వద్ద అసలేమీ జరుగుతుది. చెక్పోస్ట్ అంటే దొంగ రవాణాను అరికట్టే విధంగా ఉండాలి ఈ చెక్ పోస్ట్ లో. అలాంటివి ఏమీ ఉండవు ఒక్క పచ్చ నోటు సమర్పిస్తే అంతే సంగతులు ఆర్టీవో దందా అంతా ఇంతా కాదని పలువురు లారీ డ్రైవర్లు ఆరోపిస్తున్నారు.సుమారుగా 10 మంది వరకు ప్రైవేట్ గుమస్తాలను, ఉద్యోగులను అనాధికారికంగా కొలువులో పెట్టుకొని అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.తెలంగాణ నుండి ఆంధ్రాకు ఆంధ్రా నుండి తెలంగాణాకు వచ్చే ప్రతి గూడ్స్ వాహనం నుండి 500 నుండి 1000 వరకు రసీదులు ఇవ్వకుండా అక్రమ వసూళ్లు చేస్తూ జేబులు నింపుకుంటున్నారు . పరిసర ప్రాంతాల్లో రైతులు పొలాలకు వెళ్ళు వచ్చే సమయంలో వారి వాహనాలు కూడా ఆపి డబ్బులు వసూలు చేస్తున్నట్లు రైతులు బహిరంగంగా చెప్పుకుంటున్నారు. ప్రైవేటు

గుమస్తాలు కొత్తగూడెం ఖమ్మం కరీంనగర్ ప్రాంతాల చెందిన వారిని గుమ్మస్తాలుగా నియమించుకొని,వారితో రోజుకు సుమారుగా 150000 ఒక లక్ష యాభై వేల నుండి 200000 రెండు లక్షల వరకు వసూలు చేస్తున్నట్లు సమాచారం.ఇక్కడి అధికారులు మూడు నుంచి నాలుగు రోజులు నిరాటంకంగా విధులు నిర్వహిస్తున్నారు.డ్యూటీలో ఉన్న అధికారి నిద్రపోయిన సమయంలో ప్రవేట్ గుమస్తాలు వారి ఇష్టారాజ్యంగా వాహనదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారు. అసలు అన్ని రోజులు అధికారులు విధులు నిర్వహించవచ్చా ? దీనిపై జిల్లా రాష్ట్ర రవాణా శాఖ అధికారులు ఎందుకు స్పందించట్లేదని పలువురు విమర్శిస్తున్నారు. ఈ విధంగా విధులు నిర్వహిస్తూ ఉంటే ఆ శాఖ ఉన్నతాధికారులు ఏమి చర్యలు తీసుకోకుండా ఉండటానికి కారణం వారికి కూడా సంబంధిత ఆర్టీఏ చెక్ పోస్ట్ నుంచి లంచాలు అందుతున్నట్లు పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.అయితే ఇట్టి విషయమై. ఇంత తంతు జరుగుతున్నప్పటికి జిల్లా అధికారులకు తెలవకుండా ఉండదా ఏసీబీ అధికారులు స్పందించి కొత్తగూడెం జిల్లా ,(పాల్వంచ) ఆర్టిఏ చెక్పోస్ట్ లో జరుగుతున్న అక్రమ వసూళ్లు ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా విధులు నిర్వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని పలువురు కొత్తగూడెం ప్రజలు, పరిసర ప్రాంత రైతులు వాహనదారులు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. వేచి చూడండి ,(మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక) ఎపిసోడ్ 2



